# వికారాబాద్‌లో దారుణంగా మారిన రోడ్లు

**నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష!**




**వికారాబాద్ జిల్లా (జర్నలిస్ట్ డైరీ) జులై 05**

సిపిఎం పార్టీ నాయకుడు మహిపాల్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వివిధ గ్రామాలలో మండలాలలో రోడ్లు అద్వానంగా గుంతల మయంగా ఉండడం వల్ల రైతులకు అటు విద్యార్థులకు మరియు రోజువారి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నదని తెలుపడం జరిగింది వికారాబాద్ కేంద్రంలో స్పీకర్ మరియు మున్సిపల్ చైర్మన్ వాళ్లకు ఈ గుంతలు కనబడడం లేదా నిత్యం ప్రయాణిస్తున్నటువంటి ఎమ్మెల్యే కనీసం పట్టించుకోవడం లేదని తెలుపడం జరిగింది చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లడానికి ప్రయాణికులు చాలా ఇబ్బందికరంగా ఉందని వాపోతున్నారు కాబట్టి సిపిఎం పార్టీ తరఫున ఈరోజు జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు పనులను చేపట్టాలని ఈ ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకు హెచ్చరించడం జరిగింది రఘు సారు తను కొంచెం మట్టి పోయించి రోడ్డు సమస్యను కొంత తీర్చడం జరిగింది కాబట్టి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సిపిఎం పార్టీ ప్రజల పక్షాన మరియు విద్యార్థుల పక్షాన ఎప్పుడు ఉంటుందని ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించడంలో ముఖ్యపాత్ర వహిస్తు, మైపాల్ తెలిపారు

# అంగరంగ వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం 23వ వార్షికోత్సవాలు

**- 108 కలశాలతో విశేష అభిషేకాలు.. నేడు స్వామివారి కళ్యాణోత్సవం, మంగళవారం సామూహిక వ్రతాలు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 05 (జర్నలిస్ట్ డైరీ) :**

షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులోని సత్యదేవ్ కాలనీలో ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో 23వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ నిర్వాహకులు, కళ్యాణ మహాయజ్ఞ దీక్షితులు శ్రీ కానుకుర్తి రాఘవేంద్రాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రెండో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామివారికి 108 కలశాలతో విశేష సుగంధ ద్రవ్యాభిషేకం, పంచామృతాభిషేకం, ఫలాభిషేకం వైదిక మంత్రోచ్చారణల నడుమ నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేయడంతో పాటు, 108 కలశాలపై ఉంచిన కొబ్బరికాయలు, స్వామివారి వస్త్రాలను ఆశీర్వచనంగా అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 10.30 గంటలకు శ్రీ సత్యనారాయణ స్వామివారి 23వ వార్షిక కళ్యాణోత్సవాన్ని మహా వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే జూలై 7, మంగళవారం స్వామివారి సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ విశేష వార్షికోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ ధర్మకర్తలు కట్ట లావణ్య -- ప్రవీణ్ కుమార్ దంపతులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# యువత కొత్త ఆలోచనలతో వ్యాపార రంగంలో ఎదగాలి

**-ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**-డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 05 (జర్నలిస్ట్ డైరీ) :**

షాబాద్ మండల కేంద్రంలో ఉత్తరాస్ పల్లి గ్రామ యువకులు దినేష్ కుమార్ ఏర్పాటు చేసిన డి.ఎన్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్టోర్ యజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారంలో విజయవంతంగా ముందుకు సాగాలని,ఈ సంస్థ స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. యువతకు అవసరమైన క్రీడా సామగ్రి,స్టేషనరీ వస్తువులు ఒకే చోట అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉత్తరాస్ పల్లి ఉపసర్పంచ్ హలీం,మాజీ సర్పంచ్ హరినాయక్, యువనాయకులు సంజీవ రెడ్డి, అనుమారి రాజు,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# “లైఫ్ సెంటర్” & “లెవల్ అప్ జిమ్ అండ్ ఫిట్‌నెస్ సెంటర్” ను ప్రారంభించిన గాంధీ.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 05 (జర్నలిస్ట్ డైరీ) :**

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కమల ప్రసన్న నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన “లైఫ్ సెంటర్” ఀ “లెవల్ అప్ జిమ్ అండ్ ఫిట్‌నెస్ సెంటర్” ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శారీరక, మానసిక, భావోద్వేగ మరియు జీవనశైలి ఆరోగ్యాన్ని ఒకే వేదికపై అందించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న లైఫ్ సెంటర్ మరియు లెవల్ అప్ జిమ్ అండ్ ఫిట్‌నెస్ సెంటర్ ను ప్రారంభించుకోవడం గొప్ప విషయం అని తెలియచేశారు.నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న జీవనశైలి వ్యాధులు, ఒత్తిడి, ఊబకాయం, వెన్నునొప్పి, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలకు కేవలం చికిత్స మాత్రమే కాకుండా నివారణ, పునరుద్ధరణ మరియు సమగ్ర జీవన విధానం అవసరమని పేర్కొన్నారు. అలాంటి సమగ్ర దృక్పథంతో ప్రతి వయస్సు వారికి అనువైన ఆరోగ్య సేవలను ఒకే చోట అందించే ఈ కేంద్రం సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలియచేశారు.లైఫ్ సెంటర్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం జిమ్ మాత్రమే కాదు; ఆరోగ్యాన్ని అన్ని కోణాల్లో సమగ్రంగా చూసే హోలిస్టిక్ హెల్త్ సెంటర్. ముఖ్యంగా థెరప్యూటిక్ ఫిట్‌నెస్ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి వ్యక్తి శారీరక స్థితి, వయస్సు, ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించబడుతుంది.

**ఈ కేంద్రంలో అందుబాటులో ఉండే ముఖ్య సేవలు:**

-థెరప్యూటిక్ ఫిట్‌నెస్ ప్రోగ్రామ్‌లు
-యోగా
-ప్రాణాయామం
-ధ్యానం
-జుంబా
-హై ఇంటెన్సిటీ ఇంటర్వల్ ట్రైనింగ్
-కార్డియో ట్రైనింగ్
-స్ట్రెంగ్త్ ట్రైనింగ్
-బాడీ బిల్డింగ్
-బరువు నియంత్రణ కార్యక్రమాలు
-సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఫిట్‌నెస్
మహిళలు మరియు యువత కోసం ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు
జీవనశైలి వ్యాధుల నివారణకు మార్గదర్శకత్వం

సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, శరీర దృఢత్వంతో పాటు మనశ్శాంతి, సమతుల్య జీవన విధానం మరియు ఆరోగ్య అవగాహనను పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆరోగ్య సంస్కృతి ఏర్పడాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇలాంటి సమగ్ర ఆరోగ్య కేంద్రాలు నేటి సమాజానికి అత్యవసరం. ఆరోగ్యాన్ని కేవలం వ్యాయామానికి పరిమితం చేయకుండా, సంపూర్ణ జీవనశైలిగా ప్రజలకు చేరువ చేసే ఈ ప్రయత్నం అభినందనీయం. ఈ సంస్థ భవిష్యత్తులో మరెంతో మందికి ఆరోగ్యవంతమైన జీవనాన్ని అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము. అని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త గోపాల్ బల్దేవా, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేని చంద్రకాంత్ రావు, గంధం రాములు, చంద్రమోహన్ సాగర్, శివ సాగర్, మల్లయ్య, కిషన్. కట్ట రవి,రాము, పరమేశ్వర్ మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైద్యులు, ఫిట్‌నెస్ నిపుణులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపును అడ్డుకుంటాం

**-చౌరస్తా సర్కిల్ మధ్యలో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించాలి,**

**-బీఎస్పీ నేత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 05 (జర్నలిస్ట్ డైరీ) :**

షాద్‌నగర్ అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుట్రపూరితంగా విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలను అడ్డుకుంటామని దీనిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ (అడ్వకేట్) హెచ్చరించారు. ఆదివారం షాద్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే మహానీయుడని, అభివృద్ధికి దిక్సూచని ఆయన విగ్రహాన్ని చౌరస్తా నుంచి తొలగించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని స్పష్టం చేశారు. గతంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ మరియు అంబేద్కర్ యువజన సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని చౌరస్తాను విస్తరించి అదే ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు.రోడ్డు విస్తరణకు బీఎస్పీ పార్టీ ఎప్పుడూ అడ్డు చెప్పమని అందుకు అభ్యంతరం లేదని, అయితే విగ్రహాన్ని పూర్తిగా తొలగించే ప్రయత్నాలు జరిగితే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఎస్పీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిలు గుండేటి నర్సింలు, జి. బాలయ్య, తుప్పరి కుమార్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నీరటి రాజు, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు శివగల్ల ఆంజనేయులు, చౌదర్‌గూడ మండల అధ్యక్షుడు చెన్నయ్య, షాద్‌నగర్ మున్సిపాలిటీ 15వ వార్డు ఇన్‌చార్జి అయ్యప్ప, సి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా నవాబుపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సవరణపై అవగాహన సదస్సు



**వికారాబాద్ (జర్నలిస్టు డైరీ) 05**

నవాబుపేటు మండలంలో ని పుల్ మామిడి, ఎల్లకొండ, గంగ్యాడ , గొల్లగూడ, అత్తాపూర్, అక్నాపూర్, పూలపల్లీ, చించల్పేట్ , చిట్టిగిద్ద పలు గ్రామలలో పర్యటించి అవగాహన కల్పించి సంబంధిత పత్రాలు, బిజెపి పార్టీ తరపున వచ్చిన ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది జరిగింది ఈ కార్యక్రమంలో మండల బీజేపి, మండల అధ్యక్షులు చంద్రకాంత్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి సర్పంచి శ్రీధర్ రావు సీనియర్ నాయకులు నర్సింహులు అర్జున్ గౌడ్ ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు, దీూా 2లు, గ్రామ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొగుడిగుండ్లలో ఘనంగా గృహప్రవేశ వేడుక.. హాజరైన డా. ఏ. చంద్రప్రియ.



**వికారాబాద్ జిల్లా (జర్నలిస్టు డైరీ) 05**

డా. ఏ. చంద్రప్రియ వికారాబాద్ నియోజకవర్గం, మార్పల్లి మండలం, మొగుడిగుండ్ల గ్రామంలో బోయిని యాదగిరి గారి గృహప్రవేశ వేడుక మరియు పిల్లల పుట్టుపంచాల కార్యక్రమానికి డా. ఏ. చంద్రప్రియ గారు విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనందంలో భాగస్వామ్యులయ్యారు. కొత్త ఇల్లు, పిల్లల భవిష్యత్తుకు శుభసూచకంగా నిలవాలని మనస్ఫూర్తిగా అభినందించారు.

## రవీంద్ర భారతి వేదికపై జానపద గాయకుడు జంజూరు రాఘవులు గాన విహారం



**వికారాబాద్ జిల్లా (జర్నలిస్టు డైరీ ) జూలై 5 :**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికపై నిర్వహిస్తున్న 99 రోజుల సాంస్కృతిక ఉత్సవాల్లో వికారాబాద్ జిల్లా, నవాబుపేట మండలం, మమ్ దాన్ పల్లి గ్రామానికి చెందిన యువ జానపద గాయకుడు జంజూరు రాఘవులు తన అద్భుత గాన ప్రతిభతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ రాష్ట్రస్థాయి వేదికపై ఆయన ఆలపించిన జానపద గీతాలు సభికుల నుంచి ప్రశంసల జల్లు కురిపించగా, కార్యక్రమం అనంతరం ప్రముఖ వాగ్గేయకారులు, వ్యాసకర్త, విశ్లేషకులు, ‘మహాకవి జాషువా’ బిరుదాంకితులు యస్. రాజా లింగం రాఘవులుకు ప్రశంసాపత్రాన్ని ప్రదానం చేసి సత్కరించారు. మమ్ దాన్ పల్లి లాంటి గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ కళాకారుడు ఇంతటి ప్రతిష్టాత్మక వేదికపై రాణించి జిల్లా కీర్తిని చాటడం పట్ల స్థానిక ప్రజలు, కళాభిమానులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

